సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 8 ఏప్రిల్ 2024 పేజీలు 8


# జలమండలి ఆధ్వర్యంలో చలివేంద్రాలు





## ప్రారంభించిన ఎండీ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):వేసవి దృ్యఎష్ట్యా... పాదచారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. ఇందులో భాగంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. బసవతారకం, మెహిదీపట్నం రైతు బజార్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎండీ సుదర్శన్ రెడ్డి నేడు లాంఛనంగా ప్రారంభించారు.ఎండీ సుదర్శన్ రెడ్డి మట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతోన్న ఎండల వల్ల నగరంలోని పాదచారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చాలని జలమండలి నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగానే నగరంలోని పలు ఆసుపత్రులు, బస్టాండ్, జన సంచారం ఎక్కువగా ఉండే ఇతర ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ రోజు రెండు కేంద్రాలను ప్రారంభించినట్టు పేర్కొన్నారు. మిగతా ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విడతల వారీగా మిగతా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే కాలంలో జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలకు మంచి ఆదరణ వస్తే.. వాటిని ఏడాది పొడుగునా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఏవైనా స్వచ్ఛద సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే.. వారికి ట్యాంకర్ ద్వారా ఉచితంగా నీరు సరఫరా చేస్తామని వివరించారు. దీని కోసం ఆయా డివిజన్ల అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. మిగతా 2లో

సికింద్రాబాద్‌లో

# బిజెపికి పోటీ లేదు

### బిజెపి నేతలు కిషన్ రెడ్డి, అభయ్ పాటిల్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :భారీ మెజారిటీతో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడం ఖాయమని కేంద్ర పర్యాటక, సాంస్కృ్యఎతిక, ఈశాన్య రాష్ట్రాల మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశానికి ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్ తో కలిసి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు... ప్రజలంతా బిజెపికి ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని కిషన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంట్ లో బిజెపి గెలువును ఎవ్వరు ఆపలేరని అభయ్ పాటిల్ అన్నారు. గౌతమ్ రావు మాట్లాడుతూ సికింద్రాబాద్ లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచెయ్యాలని గౌతమ్ రావు సూచించారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు చింతల రామచంద్రరెడ్డి, కృ్యఎష్ణ యాదవ్, ఓ. శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, అట్లూరి రామకృ్యఎష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్

### ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ :మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు కేఎం. గౌరీష్ అధ్వర్యంలో నిర్వహించిన 131-కుత్బుల్లాపూర్ డివిజన్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ. వివేకానందలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మిగతా 2లో

ప్రజలకు హైదరాబాద్ అభివృద్ధి గురించి

# ప్రతి ఒక కార్యకర్తలు తెలియజేయాలి

- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్
- కాంగ్రెస్ ప్రభుత్వం గారంటీల అమలును విస్మరించింది. ఎన్నికల్లో పద్మారావు గౌడ్‌ను గెలిపించుకోవడం ద్వారా కాంగ్రెస్, బీజేపీ లకు గుణపాఠం నేర్పాలి - ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్
- అందరికి అందుబాటులో ఉండి , ప్రేమను పంచే మన పద్మారావు గౌడ్‌నే గెలిపించుకుందాం - డా. దాసోజు శ్రావణ్
- టివి లలో వచ్చే కొన్ని అవాస్తవ వార్తలను చూసి ఎవరు అధైర్యపడకండి మేమంతా పద్మారావు గౌడ్ వెంటే ఉంటాం - కాలేరు వెంకటేష్
- దానం నాగేందర్ చేసిన పనికి ఖైరతాబాద్ లోనే ఎక్కువ మెజారిటి పద్మారావు గౌడ్ కి వస్తుంది - మాగంటి గోపీనాథ్

డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; పార్లమెంట్ ఎన్నికల సమావేశాల కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతు గా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మన్నే గోవర్ధన్ రెడ్డి , డా. దాసోజు శ్రావణ్ , విప్లవ్ కుమార్ ల ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గ సన్నహాక సమావేశాలు ఏర్పాటు చేశారు. మిగతా 6లో



# మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం తథ్యం : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెల్చుకుంటుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని స్ప్రింగ్ విల్లా గేటెడ్ కమ్యూనిటి వాసులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాలనీ వాసులను కోరారు. అనంతరం కాలనీ సభ్యులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ చీట్లా దివాకర్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పండు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి ఆధ్వర్యంలో చలివేంద్రాలు



**మొదటిపేజీ తరువాయి...** రంజాన్ నేపథ్యంలో మసీదులు ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలన్నారు. అవసరం మేరకు మసీదులకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో సీవరేజి ఓవర్ ఫ్లో లేకుండా చూడాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృష్ణ, సీజీఎం వినోద్ భార్గవ, జీఎంలు హరి శంకర్, మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి డిప్యూటీ మేయర్ కు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లికు చెందిన కౌసల్యా కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈ నెల 17 వ తేదిన ఉదయము 11:36 గంటలకు సూర్య గ్లోబల్ స్కూల్ వద్ద శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము, అన్నదానం కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌసల్యా కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. శివప్రసాద్, కౌసల్యా కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేష సభ్యులు నవీన్, విక్రమ్ ,వెంకట్ రెడ్డి రంజిత్, నాగి రెడ్డి , నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీళ్లు లేక ఎడారిగా మారిన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వము వంద రోజుల్లోనే తిరిగి తెలంగాణ ప్రాంతాన్ని తమ నీచ రాజకీయాలకై ఎడారిగా మారుస్తుందన్నారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వలసలకు బ్రేక్ పడి తెలంగాణ ప్రజలు ఊర్లలో వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా ఉంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయక పంట పొలాలు ఎండుతుంటే తిరిగి ప్రజలు వలసల బాటపట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. నాడు బలహీన వర్గాలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, బస్తీ దవాఖాన వంటి సంక్షేమ పథకాలను అందించింది టిఆర్ఎస్ పార్టీ అయితే, ఇటువంటి సంక్షేమ పథకాలు అందించక ప్రజలకు కన్నీళ్లు పెట్టిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కొడంగల్ లో ఓడి మల్కాజ్ గిరిలో ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి మనల్ని ఎప్పుడైనా పట్టించుకున్నడా...? మోసం చేసిండు....?..మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యిండు...? ఈటెల రాజేందర్ కు మన ప్రాంతంతో ఏమీ సంబంధం. హుజూరాబాద్ లో చెల్లని పైసా ఈడ ఎట్ల చెల్లుతుందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విషయానికి వస్తే పదేళ్ల క్రితం కుత్బుల్లాపూర్ అంటే బురదమైన రోడ్లు, మౌలిక వసతులు లేక చిన్న గ్రామంగా ఉండేదని నేడు ఎమ్మెల్యే వివేకనంద వల్ల జిహెచ్ఎంసి పరిధిలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మీరు మే 13న జరిగే ఎన్నికల్లో నాకు భారీ మెజార్టీ అందిస్తే నియోజకవర్గాన్ని రెట్టింపు వేగంతో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ మన అభ్యర్థి మన అభివృద్ధి పేరుతో ప్రజల్లో గడపగడపకు తిరుగుతూ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహించాలన్నారు. పదవుల కోసం రాజకీయాల్లో ఉంటూ ప్రజలను మోసం చేసే నాయకులను కాకుండా పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లాంటి అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించి మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే యం. గౌరీష్, బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, యాదిరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తగ్ లైఫ్ స్టైల్ క్లాత్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ :126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్ నగర్ లో మల్లేశం, సాయిల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు తగ్ లైఫ్ స్టైల్ క్లాత్ షోరూంను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నిత్యం నూతన డిజైన్లను వినియోగదారులకు అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హజ్రత్ అలీ, రషీద్ భాయ్, ఆజం, మెట్ల శ్రీను, అజమ్, నర్సింగ్, బ్రహ్మానంద చారి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కార సమితి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రజా సమస్యల పరిష్కార సమితి.. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. ఆదివారం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ లోని అశోక ఫంక్షన్ హాల్ లో సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ గోపాల్ ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ముందుగా, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ గోపాల్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వయాన ఆయనే ముస్లిం సోదరులకు స్వీట్లు, పండ్లు ఇతర వంటకాలను వడ్డించారు. కార్యక్రమంలో సమితి నాయకులు మహమ్మద్ మహబూబ్, నవీన్ గౌడ్ మునీర్ పటేల్, కమలమ్మ, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించిన మాగ్నిస్ డయాగ్నొస్టిక్ ఎండి సింగం శ్రీనివాసరావ్



సనత్ నగర్,మేజర్ న్యూస్ ;వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఎస్ ఆర్ నగర్ మాగ్నిస్ డయాగ్నస్టిక్ సెంటర్ లో మాగ్నిస్ ఎండి సింగం శ్రీనివాసరావ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ నగర్ సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు మాణిక్ రావ్ పాటిల్ ప్రధాన సలహాదారులు కాసానీ సహదేవ్ గౌడ్ పాల్గొన్నారు మాగ్నిస్ ఎండి వీరికి ముందుగా శాలువాలతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే వీరికి మరికొందరికి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జ్ఞానేశ్వరి ఉచిత పరీక్షలు చేసి బాగోలేని వారికి ఎండలు తీవ్రతను బట్టి తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా సూచించారు ఈ సందర్భంగా ఎండి సింగం శ్రీనివాసరావ్ మాట్లాడుతూ ముందుగా అందరికీ వరల్డ్ హెల్త్ డే శుభాకాంక్షలు తెలిపారు నిత్యజీవితంలో ఆరోగ్యం అనేది ప్రధాన అంశమని మరి అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు అందరూ ఎప్పటికప్పుడు సకా లంలో మెడికల్ టెస్ట్ పరీక్షలు చేయించుకోవాలని అప్పుడు మనిషిలో ఉన్న మేజర్ సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే మనకు అందుబాటులో ఉన్న డాక్టర్స్ ను సంప్రదిస్తే ఎలాంటి ప్రమాదాలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు సూచిస్తారని అన్నారు అలాగే మా మాగ్నిస్ డయాగ్నొస్టిక్ 2007 నుంచి 2024 వరకు ఉచిత మెగా మెడికల్ క్యాంపులు వెయ్యి నిర్వహించామని ఇందుకు చాలా సంతోషంగా ఉందని ఈ క్యాంపుల్లో మాకు అండదండలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అతి త్వరలో కొందరు ప్రముఖులచే వెయ్యి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించిన సందర్భంగా ఒక మెగా క్యాంపు ను నిర్వహిస్తామని ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సంతోషం వ్యక్త పరిచారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి : కొలన్ హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ :పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాల కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 14 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో 14వ వార్డులో భారీగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, వర్మ రాజు, మధుసూదన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే ప్రగతి సాధ్యం : బీజేపీ నేత కేశబోయిన శ్రీధర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బిజెపితోనే ప్రగతి సాధ్యమని భారతీయ జనతా ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అన్నారు. అనంతరం లాబర్తి యోజన అభియాన్ కార్యక్రమంలో భాగంగా హిమయత్ నగర్ డివిజన్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వారి జాబితాను సేకరించి లబ్ధిదారుడు భరత్ నివాసానికి వెళ్ళి బిజెపి నేత కేశబోయిన శ్రీధర్ కలిశారు. ఈ సందర్భంగా కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ అభివృాఎద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని ఆయన అన్నారు. నరేంద్రమోదీ పాలనలో దేశంలో ప్రజల ఆదాయ పెరిగిందని కేశబోయిన శ్రీధర్ పేర్కొన్నారు.

## విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్‌కు ఆహ్వానం..

ముషీరాబాద్ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :విశ్వకర్మ సమాజం కోసం అన్ని విధాలుగా కృాఎషిచేస్తున్న మహనీయులని గుర్తించి వారి కృాఎషిని విశ్వవ్యాప్తం చేసే కార్యక్రమమే విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స. ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ మహనీయులు, అతిరథమహారథులు విచ్చేస్తారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా విశ్వకర్మ లెజెండరీ అవార్డు, ప్రశంసా పత్రం అందజేయబడుతాయి. దీనికి వయసు, లింగబేధం లేదు. మీ ప్రజ్ఞాపాటవాలు, మీ కృాఎషి మాత్రమే పరిగణలోకి తీసుకోబడతాయి...అని అవార్డ్స కమిటీ చైర్మన్ విశ్వ నాదుల పుష్ప గిరి తెలిపారు.విశ్వకర్మ సమాజం అభివృాఎద్ధి కోసం చేసిన కృాఎషి ఏమిటి? మన కీర్తి ప్రతిష్టలు పెంచడంలో మీ భాగస్వామ్యం ఎలాంటిది? తదితర వివరాలతో కూడిన మీ పూర్తి ప్రొఫైల్ ను vkc4empowerment@gmail.comకి ఈ–మెయిల్ చేయండి అని పేర్కొన్నారుమీరు పైన తెలిపిన వివరాలన్నీ సత్యమైనవి అని తెలియజేస్తూ లిఖిత పూర్వక హామీ పత్రాన్ని జతపరచండి. ( – స్థానిక ఏదేని రిజిస్టర్ విశ్వబ్రాహ్మణ సంఘం నుండి మీ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ వారిచ్చే ధ్రువీకరణ పత్రాన్ని జతపరచాలని తెలిపారు.వివరాలకు..విశ్వనాథుల పుష్పగిరివిశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్9666435426 కు సంపాదించాలి.

## జన జాతర సభ సక్సెస్ -గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తుక్కుగూడ లో జరిగిన జన జాతర బహిరంగ సభ కు పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ పిలువుమేరకు చంపాపేట్ డివిజన్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభకు మహిళలలు తరలివచ్చారు. ఈ యొక్క జన జాతర బహిరంగ సభను విజయవంతం చేసిన మహిళా సోదరీమణులకు మరియు నాతోటి కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# అల్కాపురి కాలనీలో కొండా సంగీత రెడ్డి ప్రచారం





హైదరాబాద్, మేజర్ న్యూస్ : నగర ప్రజలంతా భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని కొండా సంగీత రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి అల్కాపురి కాలనీలోని మహాత్మా గాంధీ పార్కును ఆమె సందర్శించారు. తన భర్త, చేవెళ్ల లోక్ సభ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వాకర్స్ తో మాట్లాడిన కొండా సంగీతారెడ్డి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నార్సింగి ప్రాంతంలో దోమలు, పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు ఆమె దృాఎష్టికి తీసుకువచ్చారు. చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా తమ సమస్యల పరిష్కరించుకోవచ్చని ఆమె వారికి సూచించారు. గత పదివేల కాలంలో నరేంద్ర మోడీ హయాంలో పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఆమె వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మణికొండ బిజెపి అధ్యక్షులు బీరప్ప మణికొండ బిజెపి ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు అనిత మరియు వినోద్ కుమార్ బిజెపి నాయకులు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగరంలోని మహావీర్ హాస్పిటల్స్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం, డీలక్స్ గదులను ప్రారంభించిన డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి



## మహావీర్ ఆసుపత్రి సమాజానికి చేస్తున్న సేవలను డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డి కొనియాడారు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మహావీర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం మరియు డీలక్స్ రూమ్‌లు హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్‌లోని మహావీర్ హాస్పిటల్‌లో ప్రారంభించబడ్డాయి.డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి, ఛైర్మన్ ఫౌండర్, ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ వీటిని అది వారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా భారత దేశంలో పేరెన్నికగన్న గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యుడు డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మహావీర్ ఆసుపత్రి ఎన్నో ఏళ్లుగా విశేష సేవలు అందిస్తోందన్నారు.గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ స్పెషలైజేషన్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేసే రుగ్మతలు మరియు వ్యాధులను పరిశీలిస్తుంది – జీర్ణ వాహిక (అన్నవాహిక, కడుపు, చిన్న ప్రేగు, పెద్ద ప్రేగు, పురీషనాళం మరియు పాయువు), అలాగే ప్యాంక్రియాస్, కాలేయం, పిత్త వాహికలు మరియు పిత్తాశయం మొదలైనవి. దీనికి సంబంధించిన వ్యాధులు విపరీతంగా పెరుగుతున్నాయని, ఇలాంటి సౌకర్యాలు ఎంతో స్వాగతం పలుకుతున్నాయని డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి అన్నారు.

మతం, కులాలు మరియు మతాలకు అతీతంగా పేదలు మరియు నిరుపేదలకు సేవలందిస్తూ నాలుగు దశాబ్దాలకు పైగా ఖ్యాతి గడించిన మహావీర్ హాస్పిటల్, ఇప్పుడు రోగుల మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం అన్ని విభాగాలను అత్యాధునిక పరికరాలతో అప్‌గ్రేడ్ చేయడానికి కట్టుబడి ఉందని ఆసుపత్రి విడుదల తెలిపింది.గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాన్ని శ్రీమతి చంద్రకళాదేవి కాంతిలాల్ నహర్ మరియు కుటుంబం విరాళంగా అందించారు.



సికింద్రాబాద్ ఎం పి అభ్యర్థి టీ. పద్మారావు గెలువు పక్కా అని కే.ప్రసన్న రామూర్తి హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ పేర్కొన్నారు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్



మసీద్ బైటా ప్రార్థనలుః రంజాన్ ప్రత్యేక ప్రార్థనలతో మసీదులు కిటకిటలాడుతున్నాయి. దీంతో లోపల స్థలం లేక మసీద్ బైటకూడా ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం దిల్‌షుఖ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద కన్పిస్తుంది.
–ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి మార్షల్ ఆర్ట్‌శిక్షణ అవసరం

**-ఆత్మ రక్షణతో పాటు మానసిక, శారీరక ధృఢత్వం చేకూరుతుంది - తెలంగాణ రాష్ట్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమార్షల్ ఆర్ట్ నేర్చుకోవడం వలన ఆత్మ రక్షణతో పాటు ఆరోగ్యంగా ఉండొచ్చని తెలంగాణ రాష్ట్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి నఅన్నారు. మార్షల్ ఆర్ట్ నేర్చుకుంటే తనను తాను రక్షించుకుంటు ఎవరికైనా ఆపద కలిగినపుడు రక్షించడానికి సహాయ పడుతుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మార్షల్ ఆర్ట్ శిక్షకులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతూ మన శరీరంలో అంతర్గత బలమును నిర్మించి ఒక స్థిరమైన మానసిక పరిస్థితి, శరీరంలో వ్యాధి నిరోదక శక్తిని సంతులనం చేస్తుందన్నారు. మనిషిని ఫిట్‌గా శక్తివంతంగా ఉంచుతూ ఒత్తిడి, ఆంధోళన తగ్గిస్తుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో నేటి విద్యార్థులకు యువతకు మార్షల్ ఆర్ట్ శిక్షణ చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ వెంకట్ సాయి, హనూక్ నాయుడు, మణిదీప్, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**
**IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE; RANGA REDDY DISRCIT AT: HAYATHNAGAR**
O.S. NO. 216 OF 2024
Between :
1, T.Balakotaiahand others …. Plaintiffs
AND
Dy Collector and Tahsildar Abdullapurmet and others ...Defendants
To,
3. All Concerned
The above named Plaintiffshave filed the above suit for Declare the plaintiffs as legal heirs of Late ThanneeruShaliniwith regarding to the suit schedule properties

SUIT SCHEDULE PROPERTY-"A"
All that the aplot bearing No 379Part, admeasuring 200 Sq,yardsor equivalent to 167.23 Sq.Mtrs., in Sy.No76 Part, Situated at Injapur Village, Abdullapurmetu Mandal, Ranga Reddy District and bounded on: North : Plot No 380, sSouth: Plot No 379 Part, East : 40' Wide Road, West s: Plot No 423

SUIT SCHEDULE PROPERTY-"B"
All that the aland admeasuring Ac 0-24gunts, in Sy.No225/2, Situated at Gangavaram Village, Santanuthalapadu Mandal, Prakesham District and bounded on: North : Remaining land of Executant, South : Claimant Land, East : Land belongs to MaddiralaKoteswara Rao, and Kunchala Venkataiah West : Land belongs to TanniruRamanamma

SUIT SCHEDULE PROPERTY-"C"
All that the aland admeasuring Ac 1-08gunts, in Sy.No225/3, Situated at Gangavaram Village, Santanuthalapadu Mandal, Prakesham District and bounded on: North : Land Belongs to Tanniru NageshwarRao. and Palamalli Nageshwar rao,South : Land Belongs to Tanniru Ankamma, East : Land belongs to TanniruRamaiah and Kuchala Venakteshwarlu, West : Land belongs to Tanniru Ramanamma if anybody have got any objection for grant of the above relief in favour of the plaintiffs they may file their objections before the undersigned on the said date on 16-04-2024, other wise the matter will be heard and decided as per the rules, the matter stands posted on 16.04.2024.
(By Order of the Court)
M/s **HARIGOPAL NEELA, B.SHIRISHA,**
ADVOCATE, # 26-57, Harith Homes Colony, Badangpet, Balpur, Hyderabad
Ph: 9959322088

## కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం : సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ విస్తృఎత స్థాయి సమావేశము బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు పట్నం రెనీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలో విడుదల చేసిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుందని, దీంతో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ఓటేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాలని గౌరవిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా నిన్న జరిగిన తుక్కుగూడ బహిరంగ సభలో రాహుల్ గాంధీ గారు ఆవిష్కరించిన మేనిఫెస్టోలో నారి న్యాయ్ కూడా ఉందని అంటే మహిళలకు న్యాయం చేయడంలో భాగంగా పేద కుటుంబంలోని మహిళలకు ఏడాదికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, మహిళల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డి ని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మట్టి పైపుల నిర్మాణ పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలి

**- పర్యావరణహితం కోసం ప్లాస్టిక్ పైపులను నిషేధించాలి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మట్టి పైపుల పరిశ్రమలను కాపాడాలి**

**- తెలంగాణ ఎస్ డబ్ల్యూ జి పైప్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ నేతల డిమాండ్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎస్ డబ్ల్యూ జి (డ్రైనేజీ)ల నిర్మాణంలో మట్టి పైపులకు బదులుగా, ప్లాస్టిక్ పైపులను వాడితే పర్యావరణానికి హానితోపాటు ... వందల ఏళ్లుగా జీవనోపాధిగా నిలుస్తున్న పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఉందని తెలంగాణ ఎస్ డబ్ల్యూ జి పైప్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో అసోసియేషన్ నేతలు బ్రిజ్ మోహన్, భూమయ్య గుప్తా ,వినోద్ రెడ్డి, మధుసూదన్ ,భాస్కర్ గుప్తలతో కలిసి అధ్యక్షులు పి. వర్రపసాదరావు మాట్లాడారు.. సీవరేజ్ లైన్ల నిర్మాణంలో ప్లాస్టిక్ పైపులను వాడితే మట్టి పైపులు తయారు చేస్తున్న దాదావు 36 పరిశ్రమలు మూతపడే అవకాశం ఉందని అన్నారు. పర్యావరణానికి 100% అనుకూలమైన ఎస్ డబ్ల్యూ జి పైపులను ప్రభుత్వం వాడి, తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటి నిర్మాణంలో ప్లాస్టిక్ పైపులను వాడితే మలమూత్రాలలో ఉన్న ఆమ్ల, క్షార, ఆల్కలైన్ రసాయనాలు పైపులను తినేయడం , ఎలుకలు పందికొక్కులు మరియు చెదలు ప్లాస్టిక్ ను సులువుగా నాశనం చేస్తాయని వెల్లడించారు. కానీ ఎస్ డబ్ల్యూ సి పైపులు 65% సిలికా మరియు 25% అల్యూమినియం కలిగిన తెల్ల మట్టి, బొగ్గుతో తయారు చేయబడతాయని, వీటిని 1000 నుంచి ఒక 1050 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు బట్టీలలో కాల్చబడుతాయని చెప్పారు. ఎస్ డబ్ల్యూ జి పైపులు




రసాయనాలు వాడకుండా పూర్తిగా పర్యావరణానికి అనుకూలమైన వని వెల్లడించారు. ఈ కారణాల చేత ప్రభుత్వం వారు అన్ని జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ సి బి, గ్రామపంచాయతీలు, డిటిపిసి లేఔట్లలో ఎస్ డబ్ల్యూ జి పైపులను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే దాదావు నాలుగు వేల మంది ఆధారపడిన మట్టి పైపుల పరిశ్రమలు మూతపడే అవకాశం ఉన్నందున తమను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## కామ్రేడ్ దుర్గా ప్రసాద్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు



కాప్రా,మేజర్ న్యూస్. కామ్రేడ్ దుర్గా ప్రసాద్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ అన్నారు. చర్లపల్లి, ఈసీ నగర్ లో కామ్రేడ్ దుర్గ ప్రసాద్ శనివారం అనా రోగ్యంతో మర ణించారని, వారి భౌతిక కాయానికి సీపీఐ,ఏఐటీ యుూసీ ఆధ్వర్యంలో ఎర్ర జెండాను పార్థివ దేహానిపై కప్పారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఎస్ బోస్ వ ా ట్లా డ ు తే ా దుర్గాప్రసాద్ ఏఐటీయూసీ కార్మిక విభాగంలో ఎనలేని కృాఎషి చేశారని, నిత్యం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధన కోసం అవిరాళంగా కృాఎషి చేశారని గుర్తు చేశారు. అటువంటి నిస్వార్థ వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, సీపీఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహా, శ్రీ నారాయణ, సుధాకర్, ఏఐటీయూసీ నేతలు రాం ప్రభు, మోహన్, సూర్య ప్రకాష్, కృాఎష్ణ రెడ్డి, పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

## జాగ్వర్ గ్రూప్ సూర్య శానిటేషన్ నూతన షోరూంను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డితో కలిసి బాచుపల్లి వోల్వో సర్వీస్ సెంటర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జాగ్వర్ గ్రూప్ సూర్య శానిటేషన్ నూతన షోరూంను ఆదివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు ప్రొప్రైటర్ రవి కుమార్, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ చైర్మెన్ కిసాన్ కాంగ్రెస్ అన్వేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న హునర్ మహోత్సవ్ మేళా



హైదరాబాద్, మేజర్ న్యూస్:సికింద్రాబాద్ జింఖానా మైదానంలో గత నెల 28 న ప్రారంభమైన హునర్ మహోత్సవ మేళా సోమవారం తో ముగియనుంది. ఈ మేళా కు నగర ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు దీపక్ శుక్ల, రిషి కుమార్ లు తెలిపారు. ఆదివారం జింఖానా మైదానం లోని హునర్ మహోత్సవ మేళా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇదే మైదానంలో గతంలో నిర్వహించిన మేళాకు దాదావు మంచి స్పందన వచ్చిందని ,మంచి వ్యాపారం జరిగినట్లు వారు వివరించారు. గతసారి కంటే ఎక్కువగా వ్యాపారం జరిగిందని, రంజాన్, ఉగాది పర్వదినాలను పురస్కరించుకొని వినియోగదారుల నుంచి మంచి స్పందన వచ్చిందని వారు తెలిపారు. ఇంటిల్లిపాదికి అవసరమైన దుస్తులు, గృాఎహపకర వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఒకే వేదికలో ఉండడంతో విజయవంతమైందన్నారు.

## గీతం స్కాలర్ జపమాల రాణికి పీహెచ్డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, హైదరాబాద్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని బి. జపమాల రాణిని డాక్టరేట్ వరించింది. 'సాధారణీకరించిన కుంభాకారం ద్వారా విరామం–విలువ ప్రోగ్రామింగ్ సమస్యల అధ్యయనం'పై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృాఎష్ణ కుమ్మరి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. రేఖ సిద్ధాంత వ్యాసం, సర్వోత్తమీకరణం సమస్య అనిశ్చితి డేటాను పరిష్కరించడానికి సాంకేతికతలను పరిచయం చేసిందని తెలిపారు. లాంజ్ ఫంక్షన్ సాడిల్ పాయింట్ పరిస్థితులు వివిధ రకాల విరామం విలువ ప్రోగ్రామింగ్ సమస్యలతో పాటు పరిష్కారాలు, వాటి నిర్మాణ లక్షణాలను కూడా పరిశీలించినట్టు డాక్టర్ కృాఎష్ణ, వివరించారు. జపమాల రాణి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం. రాజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అవగాహనతోనే ఆటిజంను జయించొచ్చు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:తల్లిదండ్రులకు సరైన అవగాహన లేక, ప్రాథమిక దశలో పిల్లల్లో వచ్చే బుద్ధి మాంద్యం సమస్యను గుర్తించకపోవడంతోనే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని దివీస్ ల్యాబ్ ఎండి డాక్టర్ మురళీ కృాఎష్ణ దివిఅన్నారు. ప్రపంచ ఆటిజం డే సందర్భంగా బంజారాహిల్స్లోని కేబీఆర్ పార్కు వద్ద దివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో ఆటిజం అవగాహన నడక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధిపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని చిన్న వయసులోనే గుర్తిస్తే త్వరగా ఈ వ్యాధి నుంచి బయటపడవచ్చునని అన్నారు. తమ సంస్థ తరవున ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల స్వాంతన కోసం వారు ఆ సమస్య నుంచి బయటపడేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అయినా కూడా దీని పట్ల అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ఈ సందర్భంగా దివీస్ సంస్థకు చెందిన 300 మంది ఉద్యోగులతో పాటు వాకర్లు పెద్ద ఎత్తున ఈ అవగాహన నడకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో , దివీస్ ల్యాబ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.వి. రమణ, సిఎఫ్ ఓ ఎల్.కిషోర్ బాబు వైస్ ప్రెసిడెంట్లు ప్రకాశ్ దివి, ఎల్. రమేష్‌బాబు, డి. మధుబాబు, జీఎం లు కె. సుబ్బారావు, బి. వర ప్రసాద్, పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప కులాలను కించపరిస్తే సహించం

- ఉప కులాలపై మందకృష్ణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి - ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశ్ మోచి డిమాండ్.



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఎస్సీ ఉప కులాలను కించపరిస్తే సహించమని, మందకృష్ణ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోని క్షమాపణలు చెప్పాలని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశ్ మోచి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కులాలను ఉద్దేశించి వారు మాట్లాడారు.. ఉపకులంలోని బైళ్ళ వర్గానికి చెందిన కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య కు వరంగల్ లోక్సభ టికెట్ ఇస్తే మందకృష్ణ తన వక్ర బుద్ధిని ప్రదర్శించడం సరికాదన్నారు. అణిచివేయబడుతున్న ఉపకులాలను మందకృష్ణ కాసులకు కక్కుర్తి పడి ఇంకా అణిచివేయాలని చూస్తే సహించమని హెచ్చరించారు. వర్గీకరణ మాదిగల కోసమేనా ఉపకులాల భాగస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపిని అంటకాగుతూ ... రిజర్వేషన్ల ప్రక్రియకు తూట్లు పొడుస్తున్నాడని ధ్వజమెత్తారు. 30 సంవత్సరాలుగా తాము మందకృష్ణ వెంటనే నడుస్తున్నామని చెప్పారు. అయినా ఒక్క స్థానం ఉప కులాలకు దక్కితే మందకృష్ణ జీర్ణించుకోలేక, ఊరికొక్కరున్న ఉపకులాలకు టికెట్ ఎలా ఇస్తారని పార్టీలను విమర్శిస్తుండడం సిగ్గుచేటుగా ఉందని తెలిపారు. సర్పంచుల నుంచి మంత్రి పదవుల వరకు ఉపకులాలకు వాటా ఉండాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో నుంచి కాకుండా తహసీల్దార్ నుంచి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలన్నారు. ఉప కులాలకు ప్రత్యేక బోర్డు, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలో దాదాపు 30 లక్షల జనాభా ఉన్న తాము 75 ఏళ్లుగా అణచివేతకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 57 ఉప కూలాలకు ఎమ్మెల్యే, ఎంపీగా అవకాశం కల్పించలేదన్నారు. ఉప కూలాలకు ఎంపీ, ఎంఎల్ఏ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించి సామజిక న్యాయం చేయాలన్నారు. దండోరా ఉద్యమంకు కారణం అయిన సదా లక్ష్మి ఉపకులానికి చెందిన మహిళ అని గుర్తు చేశారు. ప్రతీ ఉద్యమంలో ఉప కూలాల పాత్ర ఉందన్నారు. ఉప కులాలను అణచివేసే వ్యాఖ్యలు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. దేశ జనాభాలో 34 షాతం ఉన్న ఎస్సీ ఉపాకులాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ ఉపకులాల నాయకులు సత్యనారాయణ, నర్సింగ్ మోరె, ఎ.స్వామి, శోభ, కర్నె రామారావు, మహేందర్, వేణు, శంకర్, పస్తం కుమార్, బాలరాజు, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం కొనసాగిన యాత్ర



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భద్రాచలంలో ఈనెల 17వ తేదీన జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి సగర వంశ చక్రవర్తి శ్రీరాముని వంశీయులైన సగర/ ఉప్పరులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, వడిబియ్యం సమర్పించుట కొరకు హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'మహా పాదయాత్ర' కార్యక్రమాన్ని చేపట్టారు.దానిలో బాగంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి,ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ లు ఘాన స్వాగతం పలికారు.ఉదయం కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఛీర్ల విష్ణు సగర,బంగారి ఆంజనేయులు సగర,సగర సంఘం నాయకులు బూరుగుపల్లి గణేష్ సగర, ఎదుటి తిరుమలేష్ సగర లు పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రను సుప్రీంకోర్టు న్యాయవాది, బోన్స్ వాన దేశం కౌన్సిలర్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది ఉదయ సగర, గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్లా శ్రీనివాస్ సగర, సగర భగీరథ ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్.బి. ఆంజనేయులు సగర, యాదాద్రి అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కెపి రాములు సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ సలహాదారులు చాతిరి వెంకట్రావు సగరలు ముఖ్య అతథులుగా హాజరై జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జాతీయ సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉదయ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, రాష్ట్ర నాయకులు చిలుక శ్రీనివాస్ సగర, మోడల ఆంజనేయులు సగర, దిండి శేఖర్ సగర, పెద్దబుద్దుల సతీష్ సగర, వేముల వెంకటయ్య సగర, లక్ష్మణ్ సగర, దామోదర్ సగర, లావణ్య శ్రీరామ్ సగర, అమృఎత సగర, రాములు సగర, హన్మంతు సగర, బలరాం సగర, మర్క సతీష్ సగర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళీకృఎష్ణ సగర, నల్గొండ జిల్లా అధ్యక్షులు గంట కృఎష్ణ సగర, వివిధ జిల్లాల సగర సంఘం నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతీయ సంఘాల నాయకులు, యువజన, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్ప్రింగ్ విల్లేలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం 30వ డివిజన్ స్ప్రింగ్ విల్లేలో స్థానిక కాలనీ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజ్ గిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువునకు కృఎషి చేయాలని, ఎల్లవుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే వ్యక్తి సునీతని, భారీ మెజారిటీతో పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని, అందుకు మనమందరం కృఎషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి,నిజాంపేట్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, జర్నలిస్ట్ కాలనీ ప్రెసిడెంట్ మారుతి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లాలయ్య, స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ ముఖ్య సభ్యులు, స్థానిక నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నసత్రం ప్రధాన కార్యదర్శిగా చిక్కా దేవదాసు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యాదాద్రి పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ప్రధాన కార్యదర్శిగా చిక్కా దేవదాసుయాదాద్రి పుణ్యక్షేత్రం అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ సంఘ సేవకులు చేనేత సామాజిక ఉద్యమ నాయకులు ఇందిరా గాంధీ ఎక్సె లెన్సీ అవార్డు గ్రహీత రాజయోగి డాక్టర్ చిక్కా దేవదాసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ప్రముఖ న్యాయవాదులు చిలివేరు చంద్రయ్య, బూరం శంకర్,బిట్ల ఉప్పలయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా గెలిపించినందుకు కృఎతజ్ఞతలు తెలిపారు.తనపై మరింత బాధ్యత పెరిగిందని సత్ర అభివృఎద్ధికి సంక్షేమానికి కృఎషి చేస్తామని చిక్కా దేవదాసు తెలిపారు.

### సినీ మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలుగా నామినేషన్ వేసిన లలిత
### వెంకటగిరి ఫిల్మ్ ఫెడరేషన్ లో నామినేషన్ ప్రక్రియ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తెలుగు సినీ మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలుగా టి.లలిత నామినేషన్ వేశారు. ఆదివారం వెంకటగిరి తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యాలయం లో నామినేషన్ ప్రక్రియ సాగింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ సెక్రటరీ దొర, కోశాధికారి సురేష్ , వెల్లంకి శ్రీనివాస్ కి నామినేషన్ పత్రాలు అందజేశారు. లలిత కి మద్దతుగా అనేక మంది సభ్యులు కోలాహలంగా నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. లలిత ప్యానెల్ గెలువు తథ్యమని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

## బయో బెవరేజెస్‌ను ప్రారంభించిన సినీనటి నేహా శెట్టి



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశీయంగా చేసిన బయో బెవరేజెస్ శ్రేణిని బ్యో ఇండియా సంస్థ ప్రముఖ సినీనటి నేహా శెట్టి చేతుల మీదుగా హైద్రాబాద్ లో ఆదివారం ప్రారంభించింది.సినీనటి నేహా శెట్టి మాట్లాడుతూ...బయో బెవరేజెస్ ప్రోడక్ట్స ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. బయో బెవరేజెస్ ఆవిష్కర్త డాక్టర్ శ్రీనివాస్ అమర్‌నాథ్ మాట్లాడుతూ, త్మ ఉత్పులు సింథటిక్ రుచులు, రంగులు లేని సహజ సుగంధాలతో ఉంటాయ్ను,.బయో బెవరేజెస్ ఏ సింథటిక్ రుచులు, రంగులను ఉపయోగించకుండా ఉత్తమ బొటానికల్స్, బయో ఆల్కలాయిడ్స్‌తో తయారుచేయబడ్డాయన్నారు. నేను ప్రపంచంలో వినియోగదారుల ఎంపికను దృఎష్టిలో ఉంచుకుని మొదటిసారిగా బయో బెవరేజెస్ ను అభివృఎద్ధి చేశాను, అని డాక్టర్ శ్రీనివాస్ అమర్‌నాథ్ తెలిపారు. సంస్థ మేనేజింగ్ డైర్క్ట శ్రీనివాస రాయ్లు మాట్లాడుతూ.. ఇటీవ్ల యూఎస్‌లో నిర్వ్హించిన ఓ కార్ర్క్మంలో బ్యో బెవరేజెస్ ప్ర్యంస్లు అందు కున్నాయ్నారు. మన భారత దేశం లో వివిధ రాష్ట్రాల్లో బయో బెవరేజెస్ కస్టమర్లకి అందుబాటులో ఉన్నాయని జి.వి.నాయుడు డైరెక్టర్ గ్లోబల్ సేల్స్ తెలిపారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మోహన్ యాదవ్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ సెకెంద్రాబాద్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జుబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్లో ఆదివారం నిర్వహించారు. సమావేశం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జుబ్లీహిల్స్ డివిజన్ ఇంద్రానగర్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మోహన్ యాదవ్‌తో ప్రత్యేకంగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీ గెలిపించడానికి కృఎషి చెయ్యాలని చెప్పారు. కార్యక్రమం లో ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కంటెస్ట్ ఏంఎల్ఏ విజయారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమాజసేవకుడు 'ఆళ్లరామకృష్ణ'కు ఉగాది విశిష్ట పురస్కారం ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీక్రోధి ఉగాది సందర్భంగా తెలుగు భాషా చైతన్యసమితి బడాసాహెబ్ ఆధ్వర్యంలో నల్లకుంట శంకరమఠంలో 'ఉగాది విశిష్టపురస్కారాన్ని' సమాజసేవకుడు, బీసీ ఉద్యమకారుడు ఆళ్లరామకృష్ణకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ కవులకు ,సాహితీకారులకు సామాజిక స్పృహ ఉండాలని కోరారు. డిప్రెషన్‌లో ఉన్నవారికి స్ఫూర్తినిచ్చేలా 'అగాధమగు జలనిధిలోన ఆణిముత్యమున్నటులే'అనే స్ఫూర్తిని కవులు ఇస్తారని అన్నారు. 'జగమే మాయ' అంటూ తాత్విక సందేశాన్ని (దేవదాసు చిత్రం)ఇచ్చేదీ కవులేనని అన్నారు .'ధనమేరా అన్నింటికీ మూలం' అని లక్ష్మీనివాసంచిత్రంలో ఓ తండ్రి తన కుమారుడికి చెప్పడం..ఇలాంటి సినీగీతాలు ,సాహిత్యం కవులు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని ఆయన వివరించారు. తాను సాంకేతిక నిపుణుడు గా 35యేళ్ళకు పైగా ఎలక్ట్రిసిటీ విభాగంలో బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు.అసిస్టెంట్ ఇంజనీర్ నుండి చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నత పదవులు సాధించడం జరిగింది అన్నారు.రిటైర్మెంట్ అయ్యాక నిస్సాహాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన పిటీషన్లు వేసి సమాజానికి , బీసీ సమాజానికి ఎన్నో ప్రయోజనాలు కల్పించేదందకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.తెలుగు భాషా అభిమానం ఉందని, కళల పట్ల అభిరుచి ఉందని అన్నారు. తనకు ఉగాది విశిష్టపురస్కారాన్ని ప్రదానం చేసిన సంస్థకు ఆళ్లరామకృష్ణధన్యవాదాలు తెలిపారు. తెలంగాణసాహిత్య అకాడమీ కార్యదర్శి డా.బాలాచారి, కవి ఘంటా మనోహర్‌రెడ్డి, రామకృష్ణచంద్రమౌళి,డా.రాధకుసుమ,డా.నాళేశ్వరం శంకరం,డా.జయరాములు అతిథులుగా పాల్గొని సమాజసేవకుడు ఆళ్ళరామకృష్ణను ఆత్మీయం గా సత్కరించి అభినందించారు.

# వనస్థలి కాంత్రి లయన్స్ క్లబ్ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించిన ప్రముఖులు
- వారం రోజుల్లో క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలి క్రాంతి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వనస్థలిపురం హుడా పార్క్ వద్ద ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాదు రీజియన్ చైర్ పర్సన్ లయన్ సాధు శ్యాం ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 103 మంది పాల్గొని మధు మేహ, బిపి పరీక్షలు చేయించుకున్నారు. పార్కుల్లో వాకింగ్ చేసే వారు పరీక్షలు చేయించుకొని క్లబ్ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఎవరైనా సరే క్లబ్‌లో చేరి ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు తెలిపారు. రాబోయే వారం రోజుల్లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి నందిరాజు లక్ష్మినారాయణ తెలియజేశారు. ఎం.ఎస్.రెడ్డి హాస్పిటల్ మౌలాలి హౌసింగ్ బోర్డు లో ఆర్థికంగా వెనక బడిన వారికి ఉచిత కంటి పరీక్షలు, శస్త్ర చికిత్స చేసి కంటి అద్దాలిస్తారని అధ్యక్షుడు లయన్ వాసుదేవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు లయన్ ఎం. వాసుదేవరావు, లయన్



నందిరాజు లక్ష్మినారాయణ, కోశాధికారి లయన్ ఎన్ మహేష్‌కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు లయన్ డా. మారంరాజు రామచంద్రరావు, లయన్ మారంరాజు సంధ్యారాణి, లయన్ వీరప్ప, లయన్ వెంకటస్వామి, లయన్ ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'గవర' సామాజిక వర్గాల చైతన్యానికి స్ఫూర్తి 'శ్రీగౌరీ సేవాసంఘం'



ముషీరాబాద్/రవీంద్రబాద్,మేజర్‌న్యూస్ ః డా.ఆళ్లరవి, ఆళ్ల అప్పలరాజు,, ఆళ్లరామకృష్ణ, ఆళ్లసింహాద్రి (ఆళ్లసాంబయ్య,గంగాయమ్మ పేరున ),కొణతాల రామకృష్ణ ,బుద్దా ప్రకాశ్ ,బి.సాహెబ్ నాయుడు, బి.రమాదేవి, ఆళ్లరామకృష్ణ, వాణి,డా.ఎం.విజయప్రసాద్–తదితరుల సేవా భావంతో గౌరీభవనం నిర్మాణం అయ్యింది. శ్రీగౌరీసేవా సంఘం ఏర్పాటైంది, నగరంలో సుమారు 10వేలకు పైగా గవర సామాజికవర్గం నివసిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో అత్యున్నత పదవుల్లో ఉన్నవారు ఉన్నారు. వివిధ రాజకీయ పదవులు పోషించిన వారు ఉన్నారు. ఈ సమాజిక వర్గంలోని పేదవారిని ఉద్ధరించేందుకు, విద్యాఉద్యోగ సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు నిరంతరం కృషిచేస్తున్నట్లు ఆళ్లరాహకృష్ణ,బుద్ధప్రకాశ్ పేర్కొన్నారు. తిరుమలగిరిలో గౌరీభవనం నిర్మించి, గవర సామాజిక వర్గాల అభ్యున్నతికి కృసిచేస్తున్నట్లు ఆళ్ళరామకృష్ణ తెలిపారు.2007ఈ భవన నిర్మాణం ప్రారంభమైందన్నారు.శ్రీగౌరీమాత విగ్రహ ప్రతిష్ట 2007 అక్టోబర్ లో జరిగిందన్నారు.గౌరీభవనజ,శ్రీగౌరీ మాతా ఆశ్రమము, శ్రీగౌరీ గవర సేవాసంఘం తిరుమల గిరిలో ఈ సామాజికి వర్గాలకు అందుబాటులో ఉందని ఆల్లరామకృష్ణ, బుద్ధప్రకాశ్ తెలిపారు. ఎస్వీరావు, శ్రీనివాస్‌నాయుడు కూడా గౌరీమాత ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. కార్తీకమాసం చివర ఆదివారం గవర సామాజిక వర్గం పెద్దసంఖ్యలో ఇక్కడ పాల్గొని తమ వర్గాల చైతన్యానికి దోహదపడ్తారని తెలిపారు.

## ప్రజలకు హైదరాబాద్ అభివృద్ధి గురించి

# ప్రతి ఒక కార్యకర్తలు తెలియజేయాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్... ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎం.ఎల్.ఏ లు కాలేరు వెంకటేష్ , ముఠా గోపాల్ , మాగంటి గోపీనాథ్ , కార్పొరేటర్లు మన్నే కవిత రెడ్డి , వెల్దాండ వెంకటేష్ , మాజీ కార్పొరేటర్ హేమలత , మాజీ లైబ్రరీ చైర్మన్ ప్రసన్న లక్ష్మీ , ఉద్యమకారులు ఉమ , కాంచన , జలాల్ , నిసర్ , శంకర్ , కిరణ్ , సారంగపాని , రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు... అనంతరం సికింద్రాబాద్ పార్లమెంట్ ఎం.పి అభ్యర్థి పద్మారావు గౌడ్ మాట్లాడుతూ... ఏ పిలువు ఇచ్చిన ముందుకు నడిచే ప్రతి బి.ఆర్.ఎస్ కార్యకర్తకు పేరు పేరు న కృాఎతజ్ఞతలు తెలువుతున్నాను.హైదరాబాద్ లో జరిగిన అభివృాఎద్ధి గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బి.ఆర్.ఎస్ కార్యకర్త పై ఉంది.హైదరాబాద్ ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన ఉండి భారీ మెజారిటీ తో ఎం.ఎల్.ఏ లు గా గెలిపించింద్రు. ఎవరు అధైర్యపడకండి మేమంతా మీ వెంటే ఉంటాం. ఏ సమస్య ఉన్న అందరికి అండగా ఉంటాం. దీనిపై నేను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాను. అటు కేంద్ర , రాష్ట్ర రెండు ప్రభుత్వాలతో ఇప్పుడు మనం కొట్లాడబోతున్నాం.దేనికి భయ పడే అవసరం లేదు. 14 ఏండ్ల ఉద్యమ సమయంలో బయపడలేదు.ఇప్పుడు ఎందుకు భయపడాలి.సోషల్ మీడియా లో హైదరాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ ఎం.ఎల్.ఏ పై అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి.వీటిని ఎవరు నమ్మకండి.ఇదంతా కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే.పార్టీ మీద విధేయత , పట్టుదల ఉంటే ఏదో ఒకరోజు అవకాశలు వస్తాయి . మా సికింద్రాబాద్ లో ఒక వ్యక్తి ఉన్నాడు శోభన్ రెడ్డి ఉన్నాడు. కేటీఆర్ వద్దు అన్న వాళ్ళతో కొట్లాడి తార్నాక డివిజన్ కార్పొరేటర్ ఇప్పించి డిప్యూటీ మేయర్ గా చేసిన కానీ అందరికన్నా ముందు నమ్మిన పార్టీని మోసం చేసి పోయిండు.అయిన తార్నాక బి.ఆర్.ఎస్ కార్యకర్తలు ఒక్కరు కూడా వేరే పార్టీ లోకి పోలేదు.ఇది పార్టీ పై ఉన్న నిజమైన ప్రేమ....నేనైతే 24 గంటలు కార్యకర్తలు మధ్యలో నే ఉంటాను.కార్యకర్తలు లేనిదే నేను లేను. ఏదైనా ఆపద వస్తే మీ వెంటే నేను ఉంటా తప్ప ఎక్కడికి పోను నేను. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధి లో ఇప్పుడుఐదుగురు ఎం.ఎల్.ఏ లు ఉన్నాం.కొట్లాడుతాం – నిలబడుతాం...ప్రతి ఒక్క కార్యకర్త మీ ఎన్నిక అని ముందుకు కదలండి. బి.ఆర్.ఎస్ పార్టీ ని అత్యధిక మెజారిటీ తో పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించండి అని కోరారు.

# మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా హిందూ, ముస్లిం ఐక్యతకు ఇఫ్తార్ విందులు ప్రతీకలు అని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వార్ రోడ్డులో సీనియర్ టీఆర్ఎస్ నాయకులు, అడ్వకేట్ ముదబిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, ముస్లిం పెద్దలు హాజరై పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న ముదబిర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముద్దగౌని జగన్‌గౌడ్, కొలిశెట్టి సంజయ్‌కుమార్, మిట్టా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



వనస్థలిపురం,డేజర్‌న్యూస్ఃఈనెల 14న డా. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు, నెల 11న మహాత్మ జ్యోతి బా పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఆదివారం ఎసిపి కాశిరెడ్డితో కలిసి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు చెన్నోజు శ్రీనివాసులు, నందిగామ వెంకటేష్‌లు తెలిపారు. ఉత్సవాలలో ప్రముఖులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై అంతర్జాతీయ ప్రమాణాలతో అందరికి సమాన విద్య, పేదలకు ప్రవేశాలు లేని పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ యూనివర్శిటిలను బహిష్కరిద్దాం అనే అంశంపై చర్చ జరుగుతుందని, విద్య యొక్క నాణ్యత స్థాయి అందరికి ఒకే రకంగా అందాలన్నదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్ష్యం అన్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖుల ప్రసంగాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, బైక్ ర్యాలీ, బోజన ఏర్పాట్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంబద్కేర్ విగ్రహ నిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ వెంకటేష్, అన్నపోసల వెంకటేష్, బొమ్మ రఘురామ్‌నేత, ఎస్. దుర్గయ్యగౌడ్, డాక్టర్ సత్యప్రకాష్, రాపోలు లింగస్వామి, రామస్వామి, రాగిఫణి సతీష్‌కుమార్, యోగేష్‌యాదవ్, ఎర్రోళ్ల వెంకట్, గణేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్‌కు సంఘీభావం

## తుమరాడ శ్రీనివాసరావు నాయుడు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః జనసేన పార్టీనుండి తెనాలి శాసన సభకు పోటీ చేస్తున్న నాదెండ్ల మనోహర్ గెలుపు తథ్యమని ఆలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం– ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి తుమరాడ శ్రీనివాసరావు నాయడు(హైదరాబాద్) పేర్కొన్నారు. నాదెండ్ల మనోహర్‌కు తూర్పుకాపులు సంపూర్ణ మద్దతు,సంఘీభావం తెలుపుతున్నామన్నారు.తెనాలిలో పర్యటించి జనసేన తరపున నాదెండ్ల గెలుపుకోసం విస్తృతంగా ప్రచారంలో తూర్పుకాపులు పాల్గొంటున్నారని తుమరాడ తెలిపారు.తుమరాడ ఆధ్వర్యంలో తూర్పుకాపుల బృందం నాదెండ్ల గెలుపు కోసం తెనాలి నియోజకవర్గంలో పర్యటించారు. నాదెండ్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నాదెండ్ల గెలుపు తూర్పుకాపు సామాజిక వర్గాల అభ్యున్నతికి మలుపు అని తుమరాడ అన్నారు ఈమేరకు తుమరాడ ఓ పత్రికాప్రకటనలో ఈ వివరాలను తెలిపారు.

# కాంగ్రెస్ వాగ్దానాలను ప్రజలు నమ్మరు : కొండా





హైదరాబాద్, మేజర్ న్యూస్: అటు రాష్ట్రంలో ఇటు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదన్నారు మాజీ ఎంపీ బీజేపీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన వికారాబాద్ జిల్లా ధారూరు మండలంలో ఆయన పర్యటించారు.

ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పేరుతో ప్రజలను చెంప దెబ్బలు కొట్టేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు రెండు పైసలు కూడా మాకు చేయలేకపోయారని కొండ విశ్వేశ్వర్ రెడ్డి దేవా చేశారు. నిరుద్యోగ భృాఎతి ఇవ్వకుండా యువకులను మోసం చేశారన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేద వృాఎద్ధులు ఎదురు వచ్చి పెన్షన్ పెంచలేదని వాపోతున్నట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. అటు కరెంటు ఇటు నీళ్ల సమస్య రోజురోజుకూ పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో చిల్లిగవ్వ కూడా లేదన్న విశ్వేశ్వర్ రెడ్డి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో వికారాబాద్ జిల్లాలో గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నానన్నారు. ధరూర్ మండల కేంద్రంతో పాటు మన్ననూరు సోమరం, పీలారం, రాళ్లచిత్తంపల్లి, గడ్డమీది గంగారం, నాగారం, మామిడి కలాన్ గ్రామాల్లో కొనసాగిన బిజెపి ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. గ్రామాల్లోని బిజెపి శ్రేణులతో పాటు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు పలికారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లా బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు బిజెపి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహన శిబిరం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రతి ఒక్క పౌరుడికి నాణ్యమైన ఆరోగ్యం, సరైన విద్య ,శుభ్రమైన నీరు ,స్వచ్ఛమైన గాలి అందినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని గాంధీ ఆసుపత్రి జనరల్ మెడిసిన్ సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు తెలంగాణ వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ ప్రతిభా లక్ష్మి అన్నారు. ఆదివారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఫూల్ బాగ్ చమన్ జిహెచ్ఎంసి గ్రౌండ్స్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రోగాలపై అవగాహన శిబిరం ,ర్యాలీ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పౌష్టికాహారం, సురక్షితమైన ఇల్లు ,ఆరోగ్యకరమైన వాతావరణం లో, వివక్ష లేని జీవితం గడిపి హక్కు ఉంది అనే దానిమీద అవగాహన కోసం ఈ ఏడాది నా ఆరోగ్యం ...నా హక్కు అనే థీమ్తోతో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు ప్రపంచ ఆరోగ్య దినం జరువుకుంటున్నారని వివరించారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్రం డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్ మాట్లాడుతూ.. అనారోగ్యం లేకపోవడం మాత్రమే ఆరోగ్యం కాదని, ఆరోగ్యం అంటే శారీరకంగా ,మానసికంగా సామాజికంగా బాగుండటం ,మంచి ఆహారం ,ప్రతిరోజు వ్యాయామం, సరి అయిన నిద్ర, ఒత్తిడి లేని జీవితం, వ్యసనాలకు దూరంగా ఉండటం, దీర్ఘకాలిక రోగాలను అదుపు పెట్టుకోవడం వల్ల మాత్రమే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వివరించారు.

తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ... ప్రస్తుతం నగరంలో ప్రతి నలుగురిలో ఒకరు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ,బిపి ,క్యాన్సర్, చెక్కర వ్యాధి ,గుండె జీర్ణకోశ




వ్యాధులు పెరగటానికి ఆహార అలవాటులే కారణం అన్నారు. ప్రతి ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రం నుంచి ఒకరికి ఇచ్చే వైద్య శిరోమణి అవార్డు 20 24 ను ఈ ఏడాది డాక్టర్ ప్రతిభాలక్ష్మిని ఎంపిక చేసామని ఈ సందర్భంగా శాలువా, పూలమాల ,జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాతబస్తి టీసీసీ అధ్యక్షులు శ్రీ ఎస్ రామకృా ఎష్ణశాస్త్రి ,జిఎస్ఎంజి కోచ్ లు బొక్క సత్యనారాయణరెడ్డి (జిమ్ శ్రీ మహిపాల్ (కరాటే ) ,వినయ్ (యోగ), శ్రీకృాఎష్ణ (సైక్లింగ్ )శ్రీ ప్రతాప్ ప్రదీప్ ( బాక్సింగ్ )తోపాటు పాతబస్తీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్, కుమారి ఎస్. కావ్య, శ్రీ. శ్రీమంతుల అక్షిత్, ఆల్ ఇండియా రేడియో రిటైర్డ్ ఇంజనీర్ సురేందర్ రెడ్డి, శ్రీకాంత్, మహర్షి, చారి తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడాకారులు యువకులు, ప్రకాష్ చేతబట్టి వివిధ వ్యాధులపై నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు.

# ఐపీసీ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థిగా ఉదయలక్ష్మీ: ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షులు కె .బి.శ్రీధర్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపీసీ) పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, వికలాంగ్ జంగ్ విభాగం జాతీయ అధ్యక్షురాలు శివలంక నాగ ఉదయలక్ష్మిని బరిలో నిలువుతున్నట్లు ఐపీసీ పార్టీ జాతీయ అధ్యక్షులు కెబి.శ్రీధర్ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ.. మాతృాఎప్రేమతో పరిపాలన తమ పార్టీ లక్ష్యం అన్నారు. ఉదయలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఉదయలక్ష్మి మాట్లాడుతూ.. భారత రాజకీయ పార్టీ చరిత్రలో ఏ పార్టీ కూడా దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించలేదని అన్నారు. దివ్యాంగులకు కేవలం పెన్షన్లు మాత్రమే ఇస్తే సరిపోదు అన్నారు. తమ పార్టీ అభ్యర్థులుగా గెలిపిస్తే అత్యంత సామాజిక బలహీన వర్గమైన దివ్యాంగులను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తామన్నారు. వికలాంగులం ప్రభుత్వంలో భాగస్వామ్యం అవుతాం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వాసుదేవ రావు, భాస్కర్ నేత, ఆవుల అల్లాజీ యాదవ్, కొండల్ రావు, సరిత, నవీనరాణి, నాగభూషణం పాల్గొన్నారు.

# ఎస్బిఐ తో అపోలో మైక్రో సిస్టం లిమిటెడ్ 252 కోట్ల రూపాయల టర్మ్ లోన్ ఒప్పందం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: కస్టమ్-బిల్ట్ ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రో-మెకానికల్ సొల్యూషన్స్ డిజైన్, డెవలప్ మెంట్ మరియు అసెంబ్లింగ్ లలో అగ్రగామిగా ఉన్న అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ (బి.ఎస్.ఈ : 540879, ఎన్.ఎస్. ఈ: అపోలో) 252 కోట్ల రూపాయల టర్మ్ లోన్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. విలువ రూ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ()తో 252.5 కోట్లు రుణం యొక్క స్వభావం టర్మ్ లోన్ , మరియు వర్కింగ్ క్యాపిటల్ , క్రెడిట్ సౌకర్యాల పునరుద్ధరణ మరియు మెరుగుదల మొత్తం లో రూ. 110 కోట్లు, రాబోయే ప్రాజెక్ట్ అమలు కోసం, హైదరాబాద్ హార్డ్‌వేర్ పార్క్‌లో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఫర్ ఇంజీనియస్ డిఫెన్స్ సిస్టమ్స్ మరియు వర్కింగ్ క్యాపిటల్ , క్రెడిట్ సౌకర్యాల పునరుద్ధరణ మరియు రూ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి 142.50 కోట్ల కు గాను కేటాయించినట్లు పేర్కొంది. అంతకుముందు, ఫిబ్రవరిలో, ఇంజీనియస్ డిఫెన్స్ సిస్టమ్స్ కోసం ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌కు శంకుస్థాపన కార్యక్రమం మరియు శంకుస్థాపన చేసినట్లు కంపెనీ ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లోని పహాడీ షరీఫ్‌లో ఉన్న హార్డ్‌వేర్ పార్క్-2 వద్ద 5 ఎకరాల స్థలంలో సామర్థ్య విస్తరణతో సౌకర్యాలను పెంపొందించడం ద్వారా కంపెనీ తన తయారీ మౌలిక సదుపాయాలను విస్తరించేందుకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్. క్షిపణులు మరియు దాని ఉప-వ్యవస్థలను తయారు చేయాలని మరియు ఈ సదుపాయంలో ఆయుధాల ఎం.అర్.వో లను కూడా చేపట్టాలని భావిస్తోంది. ఈ సదుపాయం ద్వారా అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ మరియు అన్‌మ్యాన్డ్ గ్రౌండ్ సిస్టమ్స్‌ను తయారు చేయడానికి కంపెనీ కలిసి పనిచేస్తోంది. ఈ తయారీ కేంద్రం సుమారు ఐదు ఎకరాల స్థలంలో మొత్తం 3,50,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతుంది. అడుగులు రూ. 210 కోట్ల మొత్తం పెట్టుబడితో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఎండ్-టు-ఎండ్ తయారీ మరియు క్వాలిఫికేషన్ సెటప్‌తో. దాదావు 400 మందికి అదనంగా ఉపాధి కల్పించాలని కంపెనీ భావిస్తోంది. (ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఫర్ ఇంజీనియస్ డిఫెన్స్ సిస్టమ్స్) పేరుతో ఏర్పాటు చేసిన ఈ సదుపాయానికి శంకుస్థాపన మరియు శంకుస్థాపన కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వంలోని పరిశ్రమలు వాణిజ్యం మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫిబ్రవరి 19న నిర్వహించారు.

## విజయవాడ శ్రీ కనకా దుర్గా అమ్మవారిని దర్శించుకున్న శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ :ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తూ.. అనుగ్రహిస్తోందని, ఆ అమ్మ చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, శంభీపూర్ క్రిష్ణ ఆకాంక్షించారు. ఆదివారం విజయవాడలోని శ్రీ కనకా దుర్గా అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్ యాదవ్, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, నాయకులు శ్రీశైలం యాదవ్, సుంకరి రమేష్, శ్రీకాంత్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీవాల్‌కు అండగా దద్దరిల్లిన ధర్నా చౌక్

- ప్రతిపక్ష నేతల నిర్బంధం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు
- రాష్ట్ర ఇండియా కూటమి నేతల ప్రసంగాలతో దద్దరిల్లిన ధర్నా చౌక్
- అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ శ్రేణుల సామూహిక నిరాహార దీక్షలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :చట్టవిరుద్ధంగా ప్రతిపక్ష నేతల నిర్బంధం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అని ఇండియా కూటమి నేతలు తెలిపారు. ఈడీ, సిబిఐ, ఐటీ సంస్థలు బిజెపికి రాజకీయ ఆయుధాలుగా పనిచేస్తున్నాయని, ప్రతిపక్ష నేతలపై నిర్దాక్షిణ్యంగా దాడులు, బూటకపు కేసులు, అరెస్టులు ప్రధాని మోడీ నయా నియంతృఎత్వానికి నిదర్శనమని వారు చెప్పారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును వ్యతరేకిస్తు దేశవ్యాప్త సామూహిక నిరాహార దీక్షలు చేపట్టాలని ఆప్ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలువు మేరకు ఇందిరాపార్క్ వద్ద ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కమిటీ వందలాదిమంది ఆప్ శ్రేణులతో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టింది. ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృఎత్వంలో జరిగిన ఈ సామూహిక నిరాహార దీక్షలకు తెలంగాణ రాష్ట్ర ఇండియా కూటమి నేతలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బలమల్లేష్, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఆర్.ఎస్.పి ప్రధాన కార్యదర్శి జానకిరామ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులూ ఏం.ఆర్.జి. వినోద్ రెడ్డి తదితరులు దీక్ష శిబిరానికి విచ్చేసి మద్దతు మరియు సంఘీభావం తెలిపి అరవింద్ కేజ్రీవాల్ పై పెట్టిన బూటకపు కేసులు ఉపసంహరించుకొని తక్షణమే జైలు నుండి విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ... వచ్చే లోక్ సభ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ బీజేపీ ను చావుదెబ్బతీస్తాడని మోడీ ప్రభుత్వం బయపడి, కేజ్రీవాల్‌ను ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంచాలని భావించి ఈడీ తో అరెస్ట్ చేయించి జైలు లో పెట్టించిందని ఆరోపించారు. ఆప్ నేతలతో ముడిపడి ఉన్న మద్యం కేసులో ఈడీ, సీబీఐ ఒక్క కేసులలో కూడా సాక్ష్యాలు చూపించలేకపోయాయని, ఇదే కేసులో అరెస్టైన మద్యం వ్యాపారి శరత్ చంద్ర రెడ్డి బీజేపీ నుండి రూ. 55 కోట్ల ఎన్నికల బండ్ల కొనుగోలు చేయగానే ఈడీ ఆయనకు ఎలాంటి షరతులు లేకుండా బెయిల్ ఇప్పించింది తెలిపారు. వేల కోట్ల ఎన్నికల బండ్ల కుంభకోణానికి పాల్పడి రాజ్యమేలుతుందని, ఏ అవినీతి మచ్చ లేని అరవింద్ కేజ్రీవాల్ జైలుకు పంపి ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతుందని, ప్రజలు గమనిస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. బలమూరి వెంకట్ మాట్లాడుతూ బీజేపీ తమ కుటిల రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం మండిపడ్డారు. ప్రజలచే ఎన్నుకోబడిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మోడీ తన నియంతృఎత్వ చేర్యాలతో ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తే ఉరుకునేదిలేదని వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెవుతామని హెచ్చరించారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... ప్రధాని మోడీ అత్యంత దుర్మార్గపు పాలనా కొనసాగిస్తూ దేశంలో ప్రతిపక్షమే లేకుండా చేస్తూ తన నియంతృఎత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నదని తెలిపారు. దేశంలో ప్రతిపక్షమే లేకుంటే ప్రజాస్వామ్య మనుగడ ఉండదని అన్నారు. ఎన్. బలమల్లేష్ మాట్లాడుతూ... ప్రతిపక్ష పార్టీలపై రాజకీయ ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ ఈడీ, సిబిఐ లను ఉపయోగించడం దుర్మార్గమన్నారు. రఫెల్, ఎలెక్టోరల్ బాండ్స్ కుంభకోణం వంటి అనేక ఆరోపణలు ప్రధానిపై, ఆయన ప్రభుత్వంపై వచ్చాయని, దానికి ప్రధాని ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ బీజేపీ రాజకీయ ప్రతీకారం భాగమేనని మండిపడ్డారు. ఏం.ఆర్.జి. వినోద్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల బాండ్ ల కొనుగోలులో బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణానికి పాల్పడిందని తెలిపారు. ప్రపంచంలోనే అవినీతి రాజకీయ పార్టీగా బీజేపీ మొదటి స్థానంలో ఉందని, ఈడీ, సిబిఐ లు బీజేపీ నేతల పై దాడులు చేసి వారి అవినీతిని బట్టబయలు చేయాలనీ అన్నారు. ఈ దీక్షలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, సోలొమన్ రాజ్, ఎంఏ. మజీద్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, నేతలు కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనిక, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట వ్యాయం చేయాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క మనిషి వ్యాయామం చేయడం వలన తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని డాక్టర్ కృాఎష్ణ చైతన్య రావు అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కూకట్ పల్లిలోని మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కే మారథన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృా ఎష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాక్స్ హెల్త్ హాస్పిటల్ డైరెక్టర్ కృా ఎష్ణ చైతన్య రావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషి ఆరోగ్యపరంగా గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు ఆడవాళ్లు గైనకాలజీ సమస్యలతో బాధపడుతున్నారని వాటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామాలు చేయడము రన్ చేయడం వల్ల ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకునే అవకాశం ఉందని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ స్నేహ రెడ్డి మాట్లాడుతూ గుండె సమస్యలు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని దానికి కారణం ఎలాంటి వ్యాయామం చేయకుండా ఉండడం వల్ల బరువు పెరిగి సమస్యలు ఎదు రవుతున్నాయని ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన రన్నింగ్ చేయడం వలన సమ స్యలను నిర్మూ లించవచ్చని అన్నారు . దానికి అను గుణంగానే వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో 5కే రన్ లో గెలిచిన డాక్టర్ కిరణ్, శ్రీనివాసులకు మెడల్ అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ కుమార్ రెడ్డి, అన్వేష్ చౌదరి, భాస్కరరావు,, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మారావు గౌడ్ జన్మ దిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన నేతలు, కార్యకర్తలు



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ శాసనసభ్యుడు, బీ.ఆర్.ఎస్. సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ జన్మ దిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ లోని పద్మారావు గౌడ్ నివాసం నేతలు, కార్యకర్తలతో సందడిగా మారింది. తొలుత బంజారా హిల్స్ లోని తెలంగాణా భవన్ లో నగరానికి చెందిన ఎం ఎల్ ఏ లు, నేతల సమక్షంలో పద్మారావు గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ ను కట్ చేసి, మిఠాయిలు పంచడంతో పాటు పద్మారావు గౌడ్ గౌడ్ ను ఘనంగా సత్కరించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎం.ఎల్.ఏ. మాగంటి గోపీనాద్, ఎం ఎల్ ఏ లు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నేతలు డాక్టర్ దసోజు శ్రవణ్, విప్లవ కుమార్, మన్నే గోవర్ధన్ రెడ్డి లతో పాటు కార్పొరేటర్లు, నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు. తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు లతో పాటు పలువురు ప్రముఖులు పద్మారావు గౌడ్ కు టెలిఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మోండా మార్కెట్ లోని తన నివాసంలో పద్మారావు గౌడ్ ను కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. వివిధ డివిజన్ల లో నేతలు ఈ సందర్భంగా పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు.

# ట్రాఫిక్ ఇక్కట్లు



సికింద్రాబాద్ పాస్‌పోర్టు ఆఫీసు గల్లీ ఎల్లప్పుడు రద్దీగా ఉంటుంది. పైగా పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వచ్చిన రోజు ఈ రోడ్డు చాలా రద్దీగా ఉంటుంది. పాస్‌పోర్టు కార్యాలయం వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించకపోవడంతో పాస్‌పోర్టుకోసం వచ్చేవాళ్ళు రద్దీరోడ్డుపైనే వాహనాలు నిలుపుదల చేస్తారు. ట్రాఫిక్ పోలీసులు అదే సమయంలో వచ్చి వాహనాలను తీసుకువెళ్తారు దీంతో వాహనదారులు లబోదిబో మంటున్నారు. పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు పాస్‌పోర్టు కోసం వచ్చే అభ్యర్థులు(వాహనదారుల) కోసం ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు. పోలీసులు చలాన్లతో ఇబ్బందలు పెట్టవద్దని ప్రార్థిస్తున్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072